క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మియాపూర్: మియాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని శంకర్‌నగర్ 11కేవీ ఫీడర్ మరమ్మ తుల కారణంగా మంగళవారం విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు గౌతమీనగర్, వేముకుంట, బిక్షపతి ఎన్ క్లేవ్, శిల్పా ఎన్‌క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ, గిరిజ బిల్డర్స్, సాయి జ్యోతి అపార్ట్‌మెంట్ ప్రాం తాలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయం త్రం 5.30 గంటల వరకు కైలాష్‌నగర్, జవహర్‌నగర్ కాలనీ, ఓల్డ్ ముంబాయి రోడ్డు, చందానగర్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుం దన్నారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

గౌలిదొడ్డి గురుకుల బాలుర కళాశాలలో సంబరాలు


ఉన్నతాధికారులతో అధ్యాపకులు, ప్రిన్సిపాల్, విద్యార్థులు

రాయదుర్గం: గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు సంబ రాలు చేసుకున్నారు. సోమవారం కళాశాల ఆవ రణలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబ రాలు చేసుకున్నారు. ఉన్నతాధికారులు స్వీట్లు పంపిణీ చేశారు. ఇటీవల పెద్ద సంఖ్యలో ఎం బీబీఎస్, ఐఐటీ సీట్ల సాధనలో ఈ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటడం, జాతీయ స్థాయిలో ఎస్సీ కేటగిరిలో 53వ ర్యాంకు రావడంతో వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. కళాశాలను సందర్శించిన ఆర్‌సీఓ డాక్టర్ శారదా వెంకటేష్, ఏసీఓ కిషోర్, ఓఎస్‌డీ రంగారెడ్డి ప్రిన్సిపాల్ వట్టి కొండపాపారావు, తల్లిదండ్రులు, ఎంబీబీఎస్, ఐఐటీ సీట్లు సాధిం చిన విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్య త్తులో మరిన్ని ఎంబీబీఎస్, ఐఐటీ సీట్లు సాధిం చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యాపకు లతో చర్చించారు. అనంతరం ఉన్నతాధికా రులు విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి భో జనం చేశారు.కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరి ధిలో పలు అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నట్టు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. సోమవారం పట్ట ణంలోని 24వ వార్డులోని మల్లికార్జునహిల్స్‌లో రూ.50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా పట్టణం అభివృ ద్ధికి ప్రణాళికలు వేసినట్లు తెలిపారు. కార్యక్ర మంలో వైస్‌చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు పద్మావతి, కృష్ణ, కోఆప్షన్ సభ్యులు రాములు, మాజీ ఉపసర్పంచ్ చంద్ర శేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, కొల్లూరు గోపాల్, దాస్, కాలనీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రాంబా బు, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజు పాల్గొన్నారు.

రాయసముద్రం చెరువు అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలోని రాయసముద్రం చెరువు అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. సోమవారం రాయసముద్రం చెరువును అధికా రులతో కలసి సందర్శించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ భారతినగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఐజీ కాలనీ, పట్టణంలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలకు చెందిన వ్యర్థ జలాలు చెరువులోకి చెరువులో కలవకుండా చెరువు చుట్టూ పైప్‌లైన్ వేసేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమ యాజమాన్యం నిబంధ నలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాన్ని పార్కిం గ్‌కు వినియోగించుకోవటంపై సీఐటీయూ నాయకులు సోమవారం మున్సిపల్ అధికారు లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐ టీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య మాట్లాడుతూ బొల్లారం పారిశ్రామిక వాడలోని నీకోమాక్ పరిశ్రమ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాన్ని పార్కింగ్ చేసేందుకు వినియోగిస్తున్నార న్నారు. ఈ విషయాన్ని అధికారులకు పలు సార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలా లకు రక్షణ కల్పించాలని కోరారు.

విరాళం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిం దమాంబ, ఈశ్వరీమాత, సిద్ధప్పల విగ్రహా లను అందించేందుకు స్థానిక నాయకుడు పుల్ల గుర్ల లక్ష్మారెడ్డి రూ.లక్ష విరాళాన్ని సోమవారం అందజేశారు.

పటాన్‌చెరుకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

- ఈ నెల 22న శంకుస్థాపన
- ఫలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కృషి


కలెక్టర్, ఎస్పీతో కలిసి సభ ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పటాన్‌చెరు పట్టణానికి సూపర్ స్పెషా లిటీ ఆస్పత్రి రాబోతోంది. దశాబ్దాలుగా కాలుష్యం తో సహజీవనం చేసి అంతు చిక్కని వ్యాధులు, అనారోగ్యంతో ఇటు ఆర్థికంగా, అటు ఆరోగ్య సమ స్యలతో తీవ్ర ఇబ్బందులకు గురైన పటాన్‌చెరు ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషి ఫలితంగా ఆధునిక శస్త్ర చికిత్సలతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 22న స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పక్కన నిర్మించ తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థా పన చేయనున్నారు. సోమవారం పటాన్‌చెరు పట్ట ణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సీఎం పర్యటన వివరాలు వెల్లడించారు. మినీ ఇండియాగా పేరొం దిన పటాన్‌చెరు నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి గతం లో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు మం జూరు చేసి జీఓ ఎంఎస్ 82 జారీ చేసిందన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి రూ.184.87కోట్లు మంజూర య్యాయి. ఈ మొత్తం వ్యయంలో 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా, మిగిలిన 75 శాతం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఖర్చు చేయనుంది. సివిల్ వర్క్స్ నిర్మాణం, పరికరాలు, ఫర్నిచర్, ల్యాబ్‌ల సేకరణ తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎస్ఐడీసీ) ఆధ్వర్యంలో పనులు జర గనున్నాయి. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమి షనర్ నియంత్రణలో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణు లైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటార న్నారు. ప్రధానంగా పారిశ్రామికవాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవస రమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఏర్పాటు చేయనున్నారు.

ఆస్పత్రి నిర్మాణ వివరాలివీ..

గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి మూడు అంతస్తుల్లో 93 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆస్పత్రి నిర్మిం చనున్నారు.

అందుబాటులో ఉండే వైద్య సేవలు..

- జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ, పల్మ నాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, పీడియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయి.

వార్డులు..

- ఎన్‌ఐసీయూ వార్డ్, డయాలసిస్, కార్డియాక్, ఎంఐసీయూ, న్యూరో, కార్డియాక్ ఐసీయూ, ఎస్ఎస్ఐసీయూ, గైనకాలజీ, సర్జరీ వార్డ్, జన రల్ మెడిసిన్ వార్డులు ఉంటాయి.

ల్యాబ్ వివరాలు...

మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, బ్లడ్ బ్యాంక్ క్యాత్ ల్యాబ్‌లు ఉండనున్నాయి.

శంకుస్థాపనకు సిద్ధం..

- సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా పటాన్ చెరు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు స్థలాన్ని సిద్ధం చేశారు.
- ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పక్కనే గల రూరల్ హెల్త్ సెంటర్ స్థలాన్ని సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రికి కేటాయించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అం దించిన సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం దృష్టికి హోంగార్డుల సమస్యలు

- చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి హామీ
- ఎంపీని కలిసిన సైబరాబాద్ హోంగార్డుల ప్రతినిధులు


ఎంపీ రంజిత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సైబరాబాద్ హోంగార్డుల ప్రతినిధులు

రాయదుర్గం: హోంగార్డుల సమస్యలను ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చేవెళ్ల పార్ల మెంటు సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడ్డి హామీ ఇచ్చారు. సైబరాబాద్ హోంగార్డుల వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆయనను కలిసి వినతిపత్రాన్ని అంద జేశారు. తమ సమస్యలను వివరించి పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో హోంగార్డు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిని ధులు మన్మథరావు, కుమార్‌కాజా పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన


పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హఫీజ్‌పేట్: చందానగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌టీపీ ప్లాంట్ నుంచి శంకర్‌నగర్ నాలా వరకు దాదాపు రూ.కోటితో 1200 ఎంఎం ఆర్‌సీసీ పైప్ లైన్ నిర్మాణానికి సోమవారం స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్‌సీసీ పైప్‌లైన్ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ పైప్‌లై న్‌తో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృ ష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుం డా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జలమండలి సీజీఎం పద్మజ, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, నాయకులు అక్బర్ ఖాన్, వరలక్ష్మి రెడ్డి, యశ్వంత్, అమిత్, సందీప్, దీక్షిత్‌రెడ్డి, రాహుల్, కాలనీ వాసులు ప్రవీణ్, మానయ్య, బస్వరాజు, బాబు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


హరితహారంలో పాల్గొన్న సీపీ స్టీఫెన్ రవీంద్ర, అధికారులు

సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర



రాయదుర్గం: గ్రీన్ కవర్ పెంచడంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. సోమవారం హరితో త్సవంలో భాగంగా గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ పోలీసు అధికా రులు, సిబ్బందితో కలిసి 59 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా సపోటా మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావి తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. పట్టిన రోజు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా మొక్కలను నాటడం, మొక్కలను బహుమతిగా ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకోవాలన్నారు. రాబోవు తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లుగా హరితహారం కార్యక్రమం నిర్వహిస్తుంద న్నారు. కమిషనరేట్ ప్రాంగణంలో 2 వేల మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి సపోటా, బత్తాయి, నేరేడు, టేకు, కాగితపుపూలు, ఇతర పూల మొక్కలను నాటామన్నారు. కార్యక్రమంలో అదనపు సీపీ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయిం ట్ సీపీ నారాయణ్‌నాయక్, డీసీపీ అడ్మిన్ యోగేష్ గౌతమ్, విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ నితికా పంత్, ఈఓడబ్ల్యూ డీసీపీ కవిత , ఇతర సిబ్బంది మొక్కలు నాటారు.

'తెలంగాణ దశాబ్ది పార్కులు' ప్రారంభం


దశాబ్ది పార్కును ప్రారంభిస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండు 'తెలంగాణ దశాబ్ది పార్కుల'ను సోమవారం ప్రారంభించారు. గచ్చిబౌలి డివిజ న్‌లోని లక్ష్మీఎన్‌క్లేవ్, టీఎన్‌జీఓకాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది పార్కులను గచ్చి బౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటు పడాలన్నారు. కార్యక్రమంలో యూబీడీ మేనేజర్ యూసుఫ్, సూపర్‌వైజర్ గోపాల్, నాయకులు హన్మంతునాయక్, తిరుపతి, శివాసింగ్, హరీష్‌శం కర్‌యాదవ్, దారుగుపల్లిఅనీల్, ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, రాజు, ప్రసాద్, నర్సింగ్‌నాయక్, రంగస్వామి, రమేష్, చిన్న సుకుమార్, విశ్వనాథ్, యాదగిరి టీఎ న్‌జీఓకాలనీ, లక్ష్మీ ఎన్‌క్లేవ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పారిశ్రామికవాడలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు డిమాండ్ చేశారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవ ర్గంలో డబుల్ బెడ్‌రూమ్‌ల కోసం దరఖాస్తు చేసు కున్న వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని ముత్తంగి, ఇస్నాపూర్, రుద్రారం, చిట్కుల్, ఇం ద్రేశం ఇతర గ్రామాల్లో ఎంతోమంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇంటి స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకునే వారికి రూ.3లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

బొటానికల్ గార్డెన్ వద్ద అత్యాధునిక ఫుట్ ఓవర్ బ్రిడ్జి


బొటానికల్ గార్డెన్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, వంటేరు ప్రతాప్ రెడ్డి

గచ్చిబౌలి: బొటానికల్ గార్డెన్ వద్ద పాదచారుల కోసం ఎస్కలేటర్‌తో కూడిన అత్యాధునిక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతా ప్‌రెడ్డితో కలిసి బొటానికల్ గార్డెన్స్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఔషధ, పండ్ల జాతుల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరాయ రక్ష అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ బొటానికల్ గార్డెన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. తొమ్మిదేళ్లలో తెలం గాణలో అటవీ విస్తీర్ణం 7.79 శాతం పెరిగిందని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా పేర్కొనడం గర్వకార ణమన్నారు. టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తొమ్మిదేళ్లలో గరిష్ట స్థాయిలో 273 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కలను సంరక్షించేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం హరితహారంపై సీఎం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బొటానికల్ గార్డె న్‌తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు లోపల 1500 ఎక రాల్లో యూకలిప్టస్ చెట్లను తొలగించి చందనం, టేకు మొక్కలు నాటినట్లు వివరించారు. కార్యక్ర మంలో టీఎస్ఎఫ్‌డీసీ వైస్ చైర్మన్, ఎండీ డాక్టర్ చం ద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ ఎంజె అక్బర్, కార్పొరేటర్ హమీద్ పటేల్, టీఎస్ఎఫ్‌డీసీ ఏడీ స్కైలాబ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో ప్రజలకు చేసిందేమీ లేదు


బీజేపీలోకి ఆహ్వానిస్తున్న రవికుమార్‌యాదవ్ తదితరులు

మియాపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎంఏనగర్‌కు చెందిన పలువురు యువకులు బీజేపీ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై సోమవారం ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం 59వ రోజు గడప గడపకు బీజేపీ పాదయాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో ఇంటిం టికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నరేం ద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై వివరిం చారు. సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురా వాలని, వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయ కులు రాఘవేంద్రరావు, మాణిక్, గణేష్, రవికిరణ్, మన్యం గౌతమ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పటాన్‌చెరు టౌన్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు అన్నారు. మండల పరి ధిలోని చిట్కుల్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్య క్రమంతో రాష్ట్రంలో 7శాతం గ్రీనరీ పెరిగింద న్నారు. ప్రతిఒక్కరూ హరితహారంలో పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణు వర్ధన్‌రెడ్డి, వార్డుసభ్యులు దుర్గయ్య, కృష్ణ, భుజాం గం, శ్రీను, మురళి, వెంకటేశ్, ఆంజనేయులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, ఎస్ఎం ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం: చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వారికి గుర్తింపు ఉంటుందని ఐడీఎస్ఈ డైరె క్టర్ చీఫ్ ఇంజినీర్ రబీంద్రనాథ్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇం డియాలో కొత్తగా నియామకమైన మిలిటరీ ఇంజనీ రింగ్ సర్వీసెస్ అధికారులకు 20 రోజులపాటు నిర్వ హించే శిక్షణా కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతి థిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులు, సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి అధికారి, ఉద్యోగికి అవగాహన అవసరమన్నారు. కొత్తగా నియామక మైన వారికి ప్రత్యేకంగా వీటిపై అవగాహన కల్పిం చేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు మాట్లాడుతూ 20 రోజుల పాటు సాగే శిక్షణలో పర్యావరణ పరిరక్షణ, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంపై తరగతి సెషన్లు, అసైన్‌మెంట్లు, శిక్షణ, గ్రూపు కార్యక్రమాలు, ప్రాతి నిధ్యం వహించడం, టెక్నికల్ సైట్ విజిట్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐఈఐ మాజీ అధ్యక్షుడు వీబీసింగ్, ఎస్కీ అధి కారులు, మిలటరీ అధికారులు పాల్గొన్నారు.

'మనూ'-ఎస్‌సీడీఎస్ మధ్య అవగాహన ఒప్పందం


ఒప్పంద పత్రాలను చూపిస్తున్న వీసీ సయ్యద్ ఐనుల్ హసన్, ఎస్‌సీడీఎస్ అధ్యక్షురాలు సమనా హుస్సేని

రాయదుర్గం: ఫ్యాషన్ టెక్నాలజీ ఇంటీరియర్ డిజై నింగ్‌లో నైపుణ్యాభివృద్ధి కోసం అవగాహన ఒప్పం దాన్ని చేసుకున్నారు. గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో హైదరా బాద్‌లోని సమనా కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్(ఎస్‌సీ డీఎస్)తో ఉర్దూ విశ్వవిద్యాలయం ఈ అవగాహన ఒప్పందాన్ని చేసుకుంది. సోమవారం ఉర్దూ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్ సమక్షంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తి యాక్ అహ్మద్, ఎస్‌సీడీఎస్ సంస్థ అధ్యక్షురాలు సమనా హుస్సేని ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎన్ఈ పీ-2020కి అనుగుణంగా ఇంటర్ డిసిప్లినరీ, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను అందించేందుకు, మరింతగా నైపుణ్యాలను అందించేందుకు ఒప్పం దం చేసుకున్నామ న్నారు. ఫ్యాషన్ టెక్నాలజీ, ఇంటీ రియర్ డిజైన్‌లో నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సును విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఫ్యాషన్ టెక్నాలజీ, ఇంటీరియర్ డిజై న్‌లో ఏడాది సర్టిఫికెట్ కోర్సును, రెండేళ్ల డిప్లొమో కోర్సు కూడా అందుబాటులో ఉందన్నారు. కార్య క్రమంలో ప్రొఫెసర్ అబ్దుల్ వాహిద్, ప్రొఫెసర్ సయ్యద్ నజ్మల్ హసన్, ప్రొఫెసర్ ఫారూఖీ, ఎస్ సీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

వాడవాడలా హరితోత్సవం

- నియోజకవర్గ పరిధిలో జోరుగా మొక్కలు నాటే కార్యక్రమం
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో పండుగ వాతావరణం


సిలికాన్‌వ్యాలీలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యేగాంధీ, కార్పొరేటర్లు

శేరిలింగంపల్లిజోన్‌బృందం: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం చేపట్టిన 'హరితో త్సవం' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. శేరిలిం గంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో పండగ వాతావ రణం నెలకొంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ఏటా విజయవంతంగా సాగుతోందన్నారు. శేరిలింగంపల్లిని గ్రీన్‌సిటీగా మార్చడం కోసం ప్రతి ఏటా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ హరితహారం కార్య క్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు హమీద్‌పటేల్, గం గాధర్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, మంజులా రఘునాథ్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, పూజితాగౌడ్, ఉప్పలపాటిశ్రీకాంత్, జెడ్సీ శంకరయ్య, డీసీలు వెం కన్న, సుధాంష్, ఇతర నాయకులు, మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి పాల్గొని మొక్కలు నాటారు.

- కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో కమాండెం ట్ పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రమదానం, హరి తహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. బెటాలి యన్ ప్రాంగణంలో పోలీసు సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు. పలు చోట్ల శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ టీఎస్‌సింగ్, సహాయ కమాండెంట్లు రాథోడ్, నర్సింహ స్వామి, ఎం రహమాన్, డి నారాయణదాసు, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.
- కొండాపూర్‌లోని రవాణా శాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఉపరవాణాశాఖాధికారి ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీనియర్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సత్యనా రాయణ, సురేందర్‌రెడ్డి, వాసు, సిబ్బంది పాల్గొన్నారు.


కొండాపూర్ బెటాలియన్‌లో..


కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో ..


మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి ఆధ్వర్యంలో..